క్లుప్తంగా

పంట కాలువలో ట్రాక్టర్ బోల్తా

అయినవిల్లి: మండలంలోని కొండుకుదురులో పంట కాలువపై వంతెన దాటుతుండగా కృషి ట్రాక్టర్ బోల్తా పడి కాలువలో మునిగిపోయింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అయినవిల్లి మండలం ఎస్.మూలపాలెం గ్రామానికి చెందిన మట్టపర్తి వెంకటరమణ అనే రైతు పొలంలో దుక్కి చేసుకుని వస్తుస్తూ కొండుకుందురులోని బొబ్బర్లంక-పల్లంకుర్రు కాలువ వంతెన దాటిస్తుండగా ప్రమాదవశాత్తూ కాలువలో బోల్తా పడింది. ఈ ఘటనలో రైతు వెంకటరమణ సురక్షితంగా బయటపడ్డాడు. స్థానిక రైతులు కాలువ పడిన కృషి ట్రాక్టర్ బయటకు తీసేందుకు యత్నిస్తున్నారు.

జగన్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యం

సఖినేటిపల్లి: అన్ని వర్గాల వారిని సమదృష్టితో చూస్తూ, సమన్యాయం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే తమ ముందున్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ రాజోలు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శనివారం సఖినేటిపల్లి మూడుతూముల సెంటర్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్‌రెడ్డి నా పై చాలా నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. రాజోలులో ప్రస్తుత ఎమ్మెల్యే, అమలాపురం పార్లమెంటరీ కో ఆర్డినేటర్ రాపాక వరప్రసాదరావుతో కలిసి పార్టీ ఘన విజయం సాధించేందుకు సమష్టి కృషి చేస్తామన్నారు. ప్రతి పేదవాడి ఇంటికీ ప్రభుత్వ పథకాలు వలంటీర్ వ్యవస్థ ద్వారా చేరువ చేసి, అందరివాడిగా పేరొందిన సీఎం జగన్ పాలనపై ప్రజలంతా ముక్త కంఠంతో జేజేలు పలుకుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరో పర్యాయం వైఎస్సార్ సీపీని అధికారంలోకి తెచ్చుకోవడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసుకునే అవకాశం వస్తుందన్నారు. కష్ట కాలంలో ఉన్న తనను పెద్దమనసుతో సీఎం జగన్ చేరదీయడం, రాజోలు అసెంబ్లీ బాధ్యతలు అప్పగించడంపై గొల్లపల్లి, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బళ్ళ ప్రసన్నకుమారి, పెదపాటి నాగలక్ష్మి, సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, ఎంపీటీసీలు నల్లి రత్నకుమార్, కట్టా వెంకాయమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ బళ్ళ నోబుల్ ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధికి పెద్దపీట

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని, అభివృద్ధి లేదు అని మాట్లాడే టీడీపీ నాయకులకు చెంపపెట్టులా నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం రావులపాలెం గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి సుమారు రూ.15 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.8.40 కోట్లతో నిర్మించిన ఇందిరాకాలనీ వైనాట్ షోరూమ్ వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు, గడప గడపకు మనప్రభుత్వం నిధులు, గ్రామ పంచాయితీ నిధులు, మండల ప్రజా పరిషత్ నిధులతో నిర్మించిన సిమెంటు డ్రైనును, రూ.5 కోట్లతో నిర్మించిన సీఆర్‌సీ రోడ్డు ఆటో స్టాండ్ వద్ద ఆర్‌బీ సిమెంటు రోడ్డును, చిర్ల సోమసుందరరెడ్డి నగర్ ఆర్చి వద్ద ఆర్‌బీ సిమెంటు రోడ్డును, ఎంకేఆర్ కన్వెన్షన్ వద్ద సిమెంటు రోడ్లను ప్రారంభిచారు. అలాగే రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-4ను, రూ.17 లక్షల 10 వేలతో నిర్మించిన గోదావరి ఏటిగట్టు వద్ద మేకల కబేళా బిల్డింగును, రూ.30 లక్షలతో నిర్మించిన ఆదిలక్ష్మినగర్ 5వ వీధి చివర వీధిలో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజిని ప్రారంభించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మివెంకటనాగదేవి, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, ఎంపీటీసీ సభ్యులు గూటం తిమోతి ప్రకాష్‌రావు, బొక్కా ప్రసాద్, కోట విజయకుమారి, దొండపాటి వీర్రాజు, మాజీ ఎంపీటీసీ కర్రి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్శిపూడిలో పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తదితరులు

గ్రామాల్లో సుందరీకరణకు ప్రాధాన్యం

రావులపాలెం: ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేలా గ్రామాల్లో ఆహ్లాదకరమైన పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామాలు అందంగా కనిపించేలా సుందరీకరణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించారు. కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గోపాలపురంలో డబుల్ రోడ్డుకు రూ.71 లక్షలతో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్, డివైడర్‌కు గ్రానైట్ ప్లానింగ్, ప్లాంటేషన్ పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఊబలంకలో రూ.36 లక్షల రుడా నిధులతో ఆధునీకరించిన పార్కును వారు ప్రారంభించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మివెంకటనాగదేవి, సర్పంచ్ సబ్బితి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొమరాజులంకలో రుడా నిధులతో అభివృద్ధి చేసిన చెరువు, పలు సీసీ రోడ్లను షర్మిలారెడ్డి, సూర్యప్రకాశరావు, జగ్గిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రి గోవిందకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల సర్వ ముఖాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అవినీతి రహితంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని నర్సిపూడిలో సుమారు రూ.50 లక్షలతో చెరువు చుట్టూ అభివృద్ధి చేసిన పార్కును శనివారం ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చల్లా వెంకట సుబ్రమణ్యం, సర్పంచ్ కందిబొట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ మేడిశెట్టి సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు టేకి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎం.షర్మిలారెడ్డి, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ. వైఎస్సార్ సీపీ అధికారం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాల రూపు రేఖలను మార్చామన్నారు. గ్రామంలోని చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది పార్కుగా అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటికే చెరువు మధ్యలో నిర్మించిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంతో ఆధ్యాత్మిక భావంతో పాటు ఆహ్లాదకర వాతావరణంలో నిర్మించిన పార్కు వల్ల సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ నేతలు షర్మిలారెడ్డి సూర్యప్రకాశరావుతో కలసి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ వై.నాగేశ్వరరావు, దియ్యన పెదకాపు, నల్లి రాజు, ఎంఎస్‌పి శాస్త్రి, జి.రమణ, యు.అబ్బు, పీఏసీఎస్ అధ్యక్షుడు ముత్యాల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెంలో ఎంకేఆర్ కన్వెన్షన్ వద్ద ఆర్అండ్‌బీ రోడ్డుకు ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

మైనార్టీల పక్షపాతి సీఎం జగన్

అంబాజీపేట: ముస్లీంలను అక్కున చేర్చుకుని వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా మైనార్టీల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. అంబాజీపేట అంజుమన్-ఇందాదుల్-ముస్లిమీన్ మసీదు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, వక్ఫ్ బోర్డు చైర్మన్‌లు శనివారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రాబోయె ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేలా ఆశీర్వదించాలని కోరారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఎంపీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారన్నారు. దివంగత నేత వైఎస్సార్ మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చి ఆదుకున్నారన్నారు. ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముస్లింలకు అండగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలంతా రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, అమలాపురం పట్టణ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఖ్వాజా బాబు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, మహ్మద్ రఫీ, ఇస్మాయిల్, ఇమామ్, కరీం, పాషా తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో మసీదు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్

విలస సచివాలయ భవనం ప్రారంభం

అయినవిల్లి: మండలంలోని విలస గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ ఆధ్వర్యంలో జరిగింది. అలాగే ముక్తేశ్వరం ఎస్ఎస్‌వీఆర్ కళాశాలలో ఓఎన్జీసీ నిధులు రూ.8.45 లక్షలతో నిర్మించబోయే టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిట్టిబాబు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, మట్టపర్తి రామారావు, కాశి వీరవెంకట సత్యనారాయణమూర్తి, బొంతు రాజేంద్రప్రసాద్, కోనే చంద్రశేఖర్, యడ్ల కిరణ్ తదితరులు ఉన్నారు.

జగన్ పాలనలో గణనీయమైన అభివృద్ధి

మామిడికుదురు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని ఎంపీ చింతా అనురాధ, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. మగటపల్లిలో రూ.1.23 కోట్లతో చేపట్టిన తొమ్మిది అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రంతో పాటు తాగునీటి ట్యాంకును, పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ఎంపీ అనురాధ, ఎమ్మెల్యే వరప్రసాదరావు పేర్కొన్నారు. చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో ఏ ఒక్క సీఎం కూడా ఈ తరహాలో ప్రజల వద్దకు వెళ్లిన దాఖలాలు లేవన్నారు. సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని వారు కోరారు. మామిడికుదురులో రూ.10 లక్షలుతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే రాపాక శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ.98 లక్షలతో చేపట్టనున్న వాటర్ ట్యాంకుకు భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కుసుమ వనజకుమారి, జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు, సర్పంచ్‌లు సూరిశెట్టి లక్ష్మి, గొస్ మొహిద్దీన్, పీఏసీఎస్ చైర్మన్లు బొలిశెట్టి భగవాన్, కటకంశెట్టి ఆదిత్యకుమార్, ఎంపీటీసీ వర్ధినేని రాము, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సూరిశెట్టి బాబి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, పార్టీ నేతలు బండారు పండు తదితరులు పాల్గొన్నారు.



మగటపల్లిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ అనురాధ, ఎమ్మెల్యే వరప్రసాదరావు

జగన్ హయాంలో ఎనలేని అభివృద్ధి

మలికిపురం: సీఎం జగన్ హయాంలో ఎన్నడూ లేని విధంగా ఎనలేని అభివృద్ధి జరిగిందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు అన్నారు. మండలం కేంద్రం మలికిపురంలో జల్‌జీవన్ నిధులతో నిర్మించబోతున్న వాటర్ ట్యాంకుకు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు శంకుస్థాపన చేశారు. మండలంలో గుడిమెళ్లంక నుంచి రామరాజులంక వెళ్లే సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ గ్రామ సమస్యలపై చిత్తశుద్ధితో పని చేసిన వైఎస్సార్ సీపీని ప్రజలు అక్కున చేర్చుకున్నారన్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు కుటుంబ సంక్షేమాన్ని కూడా ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం జగన్‌దని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్ల ప్రసన్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, సర్పంచ్ నల్లి విజయకుమారి, ఎంపీటీసీ నల్లి అంజలీదేవి, కె.శేఖర్, కార్యదర్శి సూర్యప్రకాశరావు, బి.శ్రీను, గాది సురేష్, నల్లి ప్రసాదరావు, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కుమారుడి మృతి

అంబాజీపేట: మాజీ మంత్రి, ఉమ్మడి మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రెవెన్యూ శాఖ మాజీ మంత్రి కళా వెంకట్రావు కుమారుడు కళా బ్రహ్మానంద శర్మ (75) శుక్రవారం రాత్రి మృతి చెందారు. మండలంలోని ముక్కామలకు చెందిన శర్మ సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం శుక్రవారం కాకినాడ వెళ్లారని, అక్కడ గుండె నొప్పి రావడంతో శర్మ ఆరోగ్యం విషమించి శివరాత్రి నాడు మృతి చెందారని బంధువులు తెలిపారు. శర్మకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. శర్మ మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

విజయమే అంతిమ లక్ష్యం

ఎమ్మెల్యే రాపాకతో కోఆర్డినేటర్ గొల్లపల్లి భేటీ

మలికిపురం: రాజోలు నియోజక వర్గంలో నాయకులంతా చక్కని సమన్వయంతో ముందుకు సాగి వైఎస్సార్ సీపీ విజయమే అంతిమ లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే, అమలాపురం పార్లమెంటరీ సమన్వయకర్త రాపాక వర ప్రసాదరావు, రాజోలు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావులు సంయుక్తంగా పేర్కొన్నారు. అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్తగా ఎమ్మెల్యే రాపాక, రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్తగా గొల్లపల్లి సూర్యారావును పార్టీ అధిష్టానం నియమించిన నేపథ్యంలో శనివారం కత్తిమండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రాపాక వరప్రసాదరావును గొల్లపల్లి సూర్యారావు మర్యాద పూర్వకంగా కలిశారు. కొద్దిసేపు ఇద్దరూ పార్టీ వ్యవహారాలు మాట్లాడుకున్నారు. కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఇరువురూ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ భారీ మెజారిటీతో విజయం సాధించి మరోసారి జగన్ సీఎం కావడమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రతి కార్యకర్తా సైనికుల్లా పని చేయాలన్నారు. అనంతరం గొల్లపల్లి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ ముఖ్య నాయకులను కలిశారు. ఆయన వెంట మంగెన సింహాద్రి, సరెళ్ల విజయప్రసాద్, తెన్నేటి కిషోర్, కూనపరెడ్డి రాంబాబు, బందారు కాశి, కొల్లాబత్తుల కుమార్, స్టుడియో వర్మ, బొమ్మిడి మహేశ్ తదితరులు ఉన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ సుపరిపాలన

రాజోలు: సచివాలయ వ్యవస్థతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సుపరిపాలన అందుబాటులోకి తెచ్చారని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం సోంపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. సర్పంచ్, మండల కన్వీనర్ సోంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రాపాక ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, ఎంపీటీసీ చెల్లింగి లక్ష్మీ ఈశ్వరి, నాయకులు మట్టా ఏడుకొండలు, తిరుమాని రాజు, కొప్పాడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయకర్త రాపాకతో భేటీ అయిన రాజోలు పార్టీ కోఆర్డినేటర్ గొల్లపల్లి